పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గోనెగండ్ల జనవరి 24 ప్రభాతవార్త: పశువుల యజమానులు ప్రభుత్వం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న పశువైద్యశిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి మహమ్మద్ ఆలీ కోరారు.శుక్రవారం మండల పరిధిలోని ఐరన్ బండ,పుట్టపాశం గ్రామాలలో పశువైద్యశిభిరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆవులు, ఎద్దులు,గేదెలకు,సామూహిక నట్టలనివారణ మందులు వేశారు.అలాగే గొర్రెలు,మేకలు,పెంపకదారులకు నులిపురుగుల మందులను పంపిణీ చేశారు.గొడ్డు మోత ఉన్న పశువులకు,గర్భకోశంకు సంబంధించిన వ్యాధి ఉన్న పశువులకు చికిత్స చేశారు.30 పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పశువైద్యసిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

డ్రైవర్‌లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి-సీఐ,ఆర్‌టీవో

గోనెగండ్ల జనవరి 24 ప్రభాతవార్త : వాహన డ్రైవర్‌లు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఆదోని ఆర్‌టీవో మహ్మద్ ఆవిష్,గోనెగండ్ల సీఐ గంగాధర్ కోరారు.శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా సేఫ్టి డ్రైవర్ ఆసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ స్థానిక స్టేట్ బ్యాంక్ నుంచి నీలకంఠేశ్వర దేవాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆర్‌టీవో మహమ్మద్ ఆవిష్,సీఐ గంగాధర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను ప్రతి డ్రైవర్ పాటించాలన్నారు.వాహన దారులు వాహన లైసెన్స్,యానిఫామ్,ఇతర సంబందింత పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అధిక స్పీడ్, పరిమితికి మించి ప్రజలను వాహనాలలో ఎక్కించుకోరాదన్నారు. వాహనాలకు వాడే వైట్‌వెడ్‌లైట్లను వాదరాదని కోరారు.వీటివల్ల ఎదుటి వ్యక్తికి ఇబ్బంది కలిగి ప్రమాదాలుజరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వారు తెలిపారు.డ్రైవర్‌లు అధిక ఒత్తిడికి గురికారాదని కోరారు.డ్రైవింగ్ నిబంధనలను ఉల్లఘించిన వారిపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా డ్రైవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అన్వర్‌భాషా, సంఘం నాయకులు ఇషాక్,రాఘవేంద్ర, ఇజాజ్,మహమ్మద్,సుబ్రమణ్యం, గోనెగండ్ల డ్రైవర్‌లు సంఘం నాయకులు పాల్గొన్నారు. **ఏకగ్రీవంగా గోనెగండ్ల మండల సేఫ్టి డ్రైవర్స్ అసోసియేషన్ కారవర్గం-ఽ** మండల అధ్యక్షుడిగా బుట్టా ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా ఎస్.ఖాజాఖాద్రి, కార్యదర్శి మస్తాన్‌వలి, సహాయ కార్యదర్శిగా వలి,కోశాధికారిగా మోహిన్,కార్యవర్గ సభ్యులుగా గజేంద్ర, చంద్రశేఖర్, సుంకన్న,వలి, షేక్షవలి,ఎన్నికయ్యారు.

శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం

బనగానపల్లెరూరల్, జనవరి24, ప్రభాతవార్త: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవీరాట్‌కు కుంకుమార్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

కొత్తవల్లె, జనవరి 24, ప్రభాతవార్తఽ ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ ఎరువు దుకాణాదారులకు హెచ్చరించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని కొత్తపల్లిలో మన గ్రోమోర్ సెంటర్ ఎరువుల దుకాణంలో తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా నిల్వ రిజిష్టర్‌లను బిల్‌బుక్కులను మరియు ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మకాలు జరిపి ఎరువులకు ఎప్పటికప్పుడు అనైలైన్‌లో (డిబిటి) నమోదు చేయాలన్నారు.నిర్ణయించిన ధరల కన్నా అధిక ధరలకు విక్రయించరాదన్నారు. కోనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. స్టార్ రిజిష్టర్‌లను ప్రతిరోజు అప్డేడ్ చేసుకోవాలన్నారు.

హెల్మెంట్ ధరించి సురక్షిత గమ్యస్థానాలకు చేరండి

చాగలమర్రి, జనవరి 24, ప్రభాతవార్తఽ ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానంచేరుకోవాలని స్టేషన్ ఆఫీసర్ శంకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ నుండి పలు వీధుల గుండా హెల్మెంట్‌లతో బైక్ ర్యాలీనిర్వహించారు. అనంతరం వాహన చోదకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతిఒక్కరు హెల్మెంట్ ధరించి వేగం తగ్గించి మద్యం సేవించకుండా వాహనాన్ని నడుపుతూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈర్యాలీలోలో పోలీసులు, పలువురు పాల్గొన్నారు.

శ్రీ షిరిడి సాయి హైస్కూల్ విద్యార్థులు ఉన్నత శ్రేణిలో రాణించాలి

ఆళ్లగడ్డ, జనవరి 24, ప్రభాతవార్తఽ ఆళ్లగడ్డలోని శ్రీ షిరిడిసాయి హైస్కూల్ విద్యార్థులు పదవతరగతిలో ఉన్నతశ్రేణిలో రాణించి రాష్ట్రస్థాయిలో మంచిపేరు తీసుకురావాలని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు టి అమిర్ బాషా అన్నారు. శుక్రవారం శ్రీషిరిడి హైస్కూల్ కరస్పాండెంట్ సాయి ప్రభాకర్, ప్రిన్సిపాల్ శోభారాణి ఆధ్వర్యంలో మార్చిలో 10వతరగతి ఎగ్జామ్స్ రాసే విద్యార్థులకు గ సరస్వతీపూజ చేసి ఫెర్వేల్ డే నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయి పదవతరగతి విద్యార్థులు అందరు ప్రథమశ్రేణిలో రాణించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరుతీసుకురావాలని తెలిపారు.

విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయకూడదు..

:- డిఎల్‌డిఓ అనురాధ వెల్లడి

చివ్వగిరి,జనవరి 24,ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని డిఎల్‌డిఓ అనురాధ పేర్కొన్నారు. శుక్రవారం చివ్వగిరిలో ఎంపిడిఓ సమావేశ భవనంలో ఎంపిడిఓ అల్లాబకాష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌డిఓ అనురాధ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భవనాలను జియో ట్యాగింగ్ చేయాలని పేర్కొన్నారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడి అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ భవనాలను జియో ట్యాగింగ్ చేయుటకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. అన్ని సర్వేలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి,ఈఓపిఆర్‌డి బాలన్న,పంచాయతీ కార్యదరు ్శలు సురేంద్రనాథ్ నాయక్,సుధీర్,ప్రమీల,నరసింహ తదితరులున్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

దేవనకొండ,జనవరి 24,ప్రభాతవార్త: మండల కేంద్రమైన దేవనకొండలో స్థానిక కెజిబివి స్కూల్ నందు శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్కూల్ సిబ్బంది,వైద్య సిబ్బంది పాల్గొని బాలికలకు వచ్చు సమస్యలు వాటి పరిష్కారాల గురించి హెల్త్ ఎడ్యుకేటర్ జయలక్ష్మి బాలికలకు వివరంగా విశదీకరిం చారు. బాలికలు ఎప్పటికప్పుడు తమ సమస్యలను స్కూల్ ప్రిన్సిపల్‌కి మరియు ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మంచి చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటమ్మ, భార్గవి,ఆశాలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలి

:- ఆర్డీఓ భరత్‌నాయక్

పత్తికొండ,జనవరి 24,ప్రభాతవార్త: విద్యార్థినీలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ బాలిక, అంతర్జాతీయ విద్యా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ భరత్ నాయక్‌తో పాటు ఎంపిడిఓ సువర్ణలత,పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కల్పన,ఇంచార్జ్ ప్రిన్సిపల్ హరినిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అలాగే ఇంటర్ ఫస్టియర్‌లో మంచి మార్కులు సాధించిన కీర్తి,చాంద్‌బీ,దేవమణి విద్యార్థినీలకు బహుమతులు అందచేశారు. తదనంతరం ముఖ్యఅతిథులను యువస్పందన సొసైటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువస్పందన సొసైటీ సభ్యులు మధుబాబు, రమేష్, ఉపాధ్యాయినులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

బింగిదొడ్డిలో ఉపాధి పనులను పరిశీలించిన అధికారులు

-వలసలు వెళ్లిద్దని ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు..

వెల్దుర్తి,జనవరి24,ప్రభాతవార్త: మండలంలోని బింగిదొడ్డి గ్రామంలో శుక్రవారం ఉపాధిహమీ పనులను మండల అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు ఎంపిడిఓ సుహాసినమ్మ,ఇఒఆర్డీ రవికిశోర్,ఏపిఓ లక్ష్మన్నలు అవగాహన కల్పించారు.గ్రామంలో ఎవరు వలసలు వెళ్లవద్దని మీ గ్రామంలోనే ఉపాధిహామీ పనులు చేసుకోవాలన్నారు.మీరు చేసిన పనికి తగ్గ వేతనం ఇస్తామన్నారు.మండలంలోని ప్రతి గ్రామంలో పనులు కల్పిస్తామని వారు తెలిపారు.

జాతీయ కుష్ట నిర్మూలన కార్యక్రమంపై అవగాహన

వెల్దుర్తి,జనవరి24,ప్రభాతవార్త: జాతీయ కుష్ట నిర్మూలన కార్యక్రమంపై శుక్రవారం వెల్దుర్తిలోని 3వ సచివాలయం పరిధిలో ప్రజలకు సిహెచ్ఓ హసీనాబీ, ఏఎన్ఎం గోవిందమ్మ,ఆశావర్కర్లు అవగాహన కల్పించారు.వారు ఇంటింటికి తిరిగి కుష్ఠు వ్యాధి లక్షణాలను ప్రజలకు వివరించారు. చర్మంపై స్పర్శలేని రాగి రంగు గల మచ్చలు,చర్మం పొడిగా వుంటడం, కనుబొమ్మలు,కనురెప్పల వెంట్రుకలు రాలడం, కనురెప్పలు మూతపడకపోవడం, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, చెవులపై బొడిపెలు,చేతుల నుంచి వస్తువులు జారిపోవడం,అరచేతులు,అరికాళ్లలో స్పర కోల్పోవడం,అంగవైకల్యం రావడం,కాళ్లు,చేతులకు తిమ్మిర్లు,జోములు కలిగి వుండటం తదితర లక్షణాలు కలిగి ఉంటారని తెలిపారు.మీ ఇంట్లో ఎవరికైనా ఇలాంటి లక్షణాలు కనిపిస్తే తమ వైద్యసిబ్బంది సర్వేకు వచ్చిన సమయంలో తెలిపిన,దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్తే వైద్యపరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ హసీనాబీ,ఏఎన్ఎం గోవిందమ్మ,ఆశవర్కర్స్ అనిత,మునెమ్మ, సులోచనమ్మ,విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

చాగలమర్రి, జనవరి 24, ప్రభాతవార్తఽ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మహిళాపోలీసులు ప్రసన్న, పర్విన్‌లు అన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సెయింట్‌యాన్స్ స్కూల్‌లో విద్యను అభ్యసిస్తున్న బాలికలకు బాల్య వివాహాలు నిషేదిత అంశంపై అవగాహన కల్పించారు. పెళ్లి వద్దు చదువు ముద్దు అనే నినాదంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాల్య వివాహాల నిషేదిత చట్టంపై బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ చాటిన విద్యార్థినిలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం సిస్టర్ సునీత కరస్పాండెంట్ త్రిష బహుమతులు అందజేశారు. అనంతరం సచివాలయ మహిళా పోలీసులు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల తల్లిబిడ్డ మృతిచెందడం వంటి దుష్ఫలితాలు ఉంటాయని తక్కువ బరువు ఉన్న శిశువులు జన్మించడం గర్భస్రావాలు వంటి అనారోగ్యపరిస్థితులు ఎదురవుతాయన్నారు బాల్యవివాహాలు చేసిన వారికి చట్టప్రకారం శిక్షలు ఉంటాయన్నారు. బాల్యవివాహాలు చేస్తున్నారని సమాచారం ఇచ్చినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. బలవంతంగా, అక్రమంగా బాలికలను రవాణా చేయడం, వారితో భిక్షాటన చేయడం మత్తుమందులు విక్రయించడం తదితర చట్టవ్యతిరేక కార్యకలపాలు చేయిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చంద్రకళ, హసినా, వహిదా, ఇందుమతి, సుజాత, మాబుచాన్, రహమత్, మైమున్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు అమ్మితే లైసెన్స్‌లు రద్దు

-350 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో

-ఏడి ఆంజనేయ

వెలుగోడు, జనవరి 24, ప్రభాతవార్తఽ రైతులకు ఎరువుల దుకాణాదారులు ప్రభుత్వం కేటాయించిన ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే ఆ దుకాణాల లైసెన్స్‌ను రద్దుచేయడం జరుగుతుందని ఆత్మకూరు ఏడి ఆంజనేయ హెచ్చరించారు. శుక్రవారం వెలుగోడు పట్టణంలోని పలు దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగోడు మండలంలో 350 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఇప్పటికే రైతులు రబీ వరినాట్లు వేసుకున్నారని అవసరం మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. యూరియాతో కలిపి ఇతర కాంప్లెక్స్‌లు కానీ, బయో గానీ అమ్మకాలు జరపకూడదని అట్టి సమస్యలు రైతులు వ్యవసాయ అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈతనిఖీలు దుర్గాభవానీ పెర్టిలైజర్స్, శ్రీనివాస కెమికల్స్, మన గ్రోమోర్ సెంటర్, వెలుగోడు సొసైటి, విమల ఫెర్టిలైజర్స్ పలువాటిని తనిఖీచేయడం జరిగిందనా ్నరు. స్థానిక రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈయన వెంట మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్, విస్తరణాధికారులు రామకృష్ణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహన చోధకులకు హెల్మెంట్ తప్పనిసరి

బండిఆత్మకూరు, జనవరి 24, ప్రభాతవార్తఽ ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మండలంలోని సంతజూటూరు గ్రామంలో శుక్రవారం హెల్మెంట్ తప్పనిసరిగా వాడాలని బైక్ ర్యాలీ కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెల్మెంట్ ధరించకపోవడంతో ద్విచక్రవాహనదారులకు ప్రమాదం జరిగినప్పుడు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల మరణాలకు హెల్మెంట్‌లేకపోవడమే కారణమ న్నారు. హెల్మెంట్ రక్షణకవచం లాంటిందని ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో కఠినచర్యలు తప్పవన్నారు. త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులు వాహనాలకు సంబంధించి పత్రాలు డ్రైవింగ్ లైసెన్ ్స తప్పనిసరిగా ఉండాలని ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ పనితీరు పరిశీలన

మద్దికెర,జనవరి 24,ప్రభాతవార్త: మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ లేక అవస్థలు పడుతున్న వ్యాపారస్తుల సమస్యను గుర్తించి నాబార్డ్ ద్వారా మరియు దాతల సహాయంతో మార్కెట్ నిర్మాణం చేయడం జరిగింది. కూరగాయల మార్కెట్ పనితీరును శుక్రవారం నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్ నుండి వచ్చిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఖలీద్ అన్సారి,జిల్లా ఏజీఎం సుబ్బారెడ్డి,నవయూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రెడ్డి,డైరెక్టర్ నరసింహులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అలాగే వ్యాపారస్తులతో మాట్లాడి వారికి పంచాయతీ ఆధ్వర్యంలో అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వీరి వెంట గ్రామ సర్పంచ్ సుహాసిని,గ్రామపెద్ద వెంకటేశ్వర్‌రెడ్డి,నాగేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు,కూరగాయల వ్యాపారస్తులు పాల్గొన్నారు.

జాతీయ కుష్ట నివారణ సర్వేను పరిశీలించిన వైద్య సిబ్బంది

దేవనకొండ,జనవరి 24,ప్రభాతవార్త: జాతీయ కుష్ట నివారణ సర్వేలో భాగంగా శుక్రవారం స్థానిక దేవనకొండ సచివాలయంలో సర్వేను పరిశీలించడం జరిగింది. అనుమానితపు కుష్ట వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సరైన చికిత్సకు కొరకు హాస్పిటల్‌కు పంపడం జరుగుతుందని వారికి ఉచితంగా మందులు పంపడం జరుగుతుందని వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా డ్రైడే డ్రైడేలో భాగంగా ఆ సచివాలయ పరిధిలోని వాటర్ నిల్వ ఉన్న డ్రమ్ములను మరియు కాలువలలో పూడికలను పరిశీలించడం జరిగిందని స్థానిక మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా తెలియజేశారు. ఇందులో పిహెచ్‌సి సూపర్‌వైజర్లు హెచ్‌ఈ జయలక్ష్మి,హనుమంతమ్మ స్థానిక ఎంఎల్‌హెచ్‌పి,ఆశాలు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేద్దాం

-పాఠశాల విద్యాకమిషనర్ వి విజయ రామరాజు

కర్నూలు విద్య, జనవరి 24, ప్రభాతవార్తఽ పాఠశాల కేంద్రంగా అమలవుతున్న విద్యావిధానాలు క్షేత్రస్థాయిలో అచరణాత్మకంగా సత్ఫలితాలు సాధించాలని, పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని పాఠశాల విద్యా సంచాలకులు మరియు కమిషనర్ వి విజయరాజు అన్నారు. శుక్రవారం నగరంలోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అడిటోరియంలో కర్నూలు ఉమ్మడి జిల్లాల్లోని పాఠశాలలను బలోపేతం చేయడం జివో నం.117 ఉపసంహరణ అనంతర పరిణామాలు, ప్రత్యామా ్నమ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించినందున పలు కీలక అంశాలపై సమావేశంలో చర్చించారు. సమావేశానికి ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్లు, జడ్పీ సిఈవోలు హాజరయ్యారు. కలెక్టర్ రంజిత్‌బాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఈఓ శ్యామ్‌ల్ పాల్ ఉమ్మడి జిల్లాల డివిజన్ ఉప విద్యాశాఖాధికారులు నియోజకవర్గ అధికారులు, మండల విద్యాధికారులు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు పాల్గొని పాఠశాలలు బలోపేతానికి సూచనలు ఇవ్వడం జరిగింది.

మాదిగల అభివృద్ధికి కృషి చేయండి

:- ఏబిసిడి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

:- డొక్కా మాణిక్య వరప్రసాద్‌రావును కలిసిన టిఎం రమేష్

చివ్వగిరి,జనవరి 24,ప్రభాతవార్త: మాదిగల అభివృద్ధికి అందరు కలిసి కృషి చేయాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ కోరారు. శుక్రవారం గుంటూరు పట్టణం నందు మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు టిఎం రమేష్ మాదిగ ప్రభాతవార్తకు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ సమర్థించి తీర్పునివ్వడంతో తెలంగాణ,ఏపి రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సి వర్గీకరణ త్వరగా అమలు జరిపి మాదిగ ఉప కులాలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా విద్య,ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వాలు సహకారం అందించాలనే విషయంపై మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావుతో చర్చించినట్లు తెలిపారు. అనంతరం డొక్కాను శాలువాతో సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి మాదిగ,తుగ్గలి మండల కన్వినర్ ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన డ్వామా పిడీ

తుగ్గలి,జనవరి 24,ప్రభాతవార్త: మండల పరిధిలోని మారెళ్ల,తుగ్గలి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనుల తీరును స్వయంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంచాలకులు పి వెంకట రమణయ్య శుక్రవారం పరిశీలించారు. కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. పనుల్లో నాణ్యతకు పెద్దపీఠ వేయాలని మీరు చేసిన పనులు మీ గ్రామానికి ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. అనంతరం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పిడీ వెంకటరమణయ్య మాట్లాడుతూ జాబు కార్డు ఉన్న వారందరికి వందరోజులు పనిదినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ ద్వారా అడిగిన వారందరికి పని కల్పించాలన్నారు. ప్రతికూలీకి రోజువారి వేతనం రూ.300లు పొందే విధంగా ప్రణాళిక ప్రకారం కేటాయించుకోవాలని సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో ఎలాంటి పొరపాటు లేకుండ నాణ్యతతో కూడిన పనులు చేపట్టి గ్రామాల్లో ఉన్న పేద ప్రజలు,రైతులకు మంచి జరిగేలా కృషి చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పకీరప్ప,ఎంపిడిఓ విశ్వమోహన్,ఏపిఓ హేమసుందర్,టిఏలు పరిదప్ప,రామకృష్ణ,జిసి రామాం జనేయులు, జయరాముడు, కంప్యూటర్ ఆపరేటర్లు,ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంగళదహాల్ స్కూల్ కాంప్లెక్స్‌ను కొనసాగించాలి

హొళగుంద,జనవరి 24,ప్రభాతవార్త ఇంగళదహాల్ స్కూల్ కాంప్లెక్స్‌ను కొనసాగించాలని ఎంపిటిసి మల్లికార్జున, సర్పంచ్ భర్త వెంకటరామిరెడ్డి,గ్రామపెద్దలు శ్రీకాంత్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ ఉరుకుందు,యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శుక్రవారం కర్నూలుకు వచ్చిన రాష్ట్ర విద్యాకమీషనర్ సురేష్,జిల్లా విద్యాశాఖాధికారి శ్యాముల్‌లకు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యొక్క స్థితిగతులను విద్యాకమీషన్‌కు తెలియజేశామన్నారు. స్పందించిన విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్‌ల విషయాలను పరిశీలించి అందరి అభిప్రాయాల మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలియజేశారు. కాంప్లెక్స్‌లను తొలగింపున పున:పరిశీలన చేసి కాంప్లెక్స్‌లను తొలగించమని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగళదహాల్,ఎండి హళ్లి,పెద్ద గోనెహాల్ గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు వీరేష్,సుభన్, హనుమంతు, రాజు, పంపాపతి, మల్లికార్జున,ఇబ్రహీం, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీదేవి ఉత్సవాల వాల్‌పోస్టర్లు విడుదల

ఆస్పరి,జనవరి 24,ప్రభాతవార్త: మండల పరిధిలోని శంకరబండ సమీపాన రామతీర్థం కొండల్లో వెలసిన శ్రీ గాయత్రీ దేవి అమ్మవారి 22వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవాల కరపత్రాలను నిర్వాహకులు రూపా మోహన్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపెద్దలు పురుషోత్తంరెడ్డి, మాధవకృష్ణ, ముత్యాలరెడ్డి, రామలింగప్ప, గోపాల్, దత్తాత్రేయరెడ్డిలు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 15నుంచి 17వరకు జరిగే అమ్మ

అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు..వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్

- ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపిన వారిపై అక్రమ కేసులా.?
- పోలీసు వ్యవస్థను రాజకీయాలకు వాడుకుంటారా.?
- షాడో ఎమ్మెల్యే,చోటానాయకుల మాటలు నమ్మితే పార్టీకి మచ్చే

ఎమ్మిగనూరు క్రైం, జనవరి 24 ప్రభాతవార్త: ""రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగి ఎనిమిది నెలలు కావస్తోంది. కూటమి సర్కార్ పవర్‌లోకి వచ్చాక..నాడు వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చెలరేగిపోయిన, తమను ఇబ్బందులు పెట్టిన నాయకులు, ఇతరుల టార్గెట్‌గా పావులు కదులుతున్నాయన్నది ఓపెన్ సీక్రెట్. వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేసిన వారితో పాటు పార్టీని భుజానికెత్తుకుని అప్పటి ప్రతిపక్ష నేతలపై ఇష్టారీతిన మాట్లాడిన నేతలు అందరి మీద వరుసకేసులు నమోదు అవుతున్న పరిస్థితులు అక్కడక్కడ మనం రోజు చూస్తూనే ఉన్నాం. ఇందులో ఎవరికి మినహాయింపు ఉండదన్నట్టుగా ముందుకు వెళ్తోంది కూటమి ప్రభుత్వం. తాజాగా మాట్లాడుతున్న మాటలు, చేస్తున్న పనులతో పాటు గత ఐదేళ్ల వ్యవహారాల మీద కూడా కేసులు నమోదవుతున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నిక్కచ్చిగా మాట్లాడుకోవాలంటే..కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారట వైసిపి నాయకులు. ఈ క్రమంలోనే..చేసుకున్న వాళ్ళకు చేసుకున్నంత అని కూటమి నాయకులు అంటుంటే..మా వైసిపి హయాంలో ఎమ్మెల్యేలకు కీలకంగా ఉన్న వాళ్ళని టార్గెట్ చేస్తూ ..అక్రమ కేసులు పెడుతున్నారన్నది వైసిపి ఆరోపణ.అలాంటి సంఘటన ఎమ్మిగనూరు పట్టణంలో చోటు చేసుకుంది. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం జరిగింది. అయితే అక్రమ కేసులకు భయపడేది లేదని..త్వరలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వైసిపి నాయకులు టిడిపి నాయకులపై మండిపడ్డారు."

-అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు..వైస్ ఛైర్మన్ నజీర్ అహమ్మద్ ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపిన వారిపై పోలీసు వ్యవస్థను రాజకీయాలకు వాడుకోని అక్రమ కేసులు నమోదు చేయడం ద్వారా తమ పోరాట ఆత్మవిశ్వాసాన్ని చిత్తు చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని పట్టణ అధ్యక్షులు కామ్మర్తి నాగేశప్ప, మునిసిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహమ్మద్, ఎంపిపి కేశన్న, నందవరం మండల అధ్యక్షులు శివ రెడ్డి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి యు.కె.రాజశేఖర్, చేనేత జిల్లా అధ్యక్షులు యం.కె శివ ప్రసాద్, బిసి సెల్ అధ్యక్షులు వీరుపాక్షి రెడ్డి, కనవీడు పేట శ్రీనివాస్ రెడ్డిలు టిడిపి నాయకులపై మండి పడ్డారు. శుక్రవారం వైసిపి కార్యాలయం నందు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2024 డిసెంబర్ 16వ తేదిన జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పార్లపల్లి గ్రామంలో ప్రతి ఓటరును అనుమతించాలని అక్కడకు చేరుకున్నారు. ఆసమయంలో విధులు నిర్వహిస్తున్న సిఐ నిబంధనలకు వంద మీటర్ల దూరంలో మాజీ ఎమ్మెల్యే ఉన్నప్పటికి ఆయన వయస్సుకు కూడా గౌరవం ఇవ్వక పోగా ఏక వచనంతో నానా దుర్భాషలాడడం సమంజసం కాదని మరుసటి రోజు ఎమ్మిగనూరు పట్టణం సోమప్ప సర్కిల్ నందు నిరసన కార్యక్రమం నిర్వహిస్తే..ఆ సమయంలో ఎస్ఐ డాక్టర్ నాయక్, రవి రెడ్డిల మధ్య మైక్ విషయంలో వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో మేము తప్పు అని వాదించామే తప్ప విధులకు ఏలాంటి ఆటంకం కలిగించలేదని, ఈ సంఘటను అడ్డుపెట్టుకుని దాదాపు 8మందిపై ఎసీ్స,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే కొంతమంది చోటా నాయకులు, షాడో ఎమ్మెల్యే మాటలు నమ్మి పార్టీకి మచ్చ తెచ్చుకోవద్దన్నారు. కే.శే.బి.వి.మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా, మం త్రిగా ఎన్నికై ఎమ్మిగనూరును ఎంతో అభివృద్ధి చేశారే తప్ప ఎప్పుడు ఇలా రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలపై కుట్రలకు పాల్పడలేదన్నారు. ఎమ్మిగనూరు ప్రజలు ఆదరించి నిన్ను ఎమ్మెల్యేగా మిమల్ని ఎన్నుకున్నారని, కావున ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి గురించి, ఇచ్చిన హమీలు గురించి ఆలోచించాలే తప్ప చోటా నాయకులు, షాడో ఎమ్మెల్యే మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ఇలాంటి తప్పుడు కేసులను ఎదుర్కొని విజయం సాధించారని, ఆయన చూపించిన మార్గాన్ని అనుసరిస్తూ మేము ముందుకు సాగిపోతామన్నారు. మీరు ఎన్నికేసులు పెట్టినా మేము భయపడే ప్రసక్తి లేదన్నారు. పోలీసులంటే మాకు గౌరవం ఉంది అధికారి పార్టీ నాయకుల మాటలు నమ్మి మాపై తప్పుడు కేసులు పెట్టడం సమంజసం కాదు. కావున కక్షసాధింపు చర్యలు మానుకొని మాపై పెట్టిన కేసును రాజీ చేసుకోవాలని కోరారు.

పాట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వండి మహాప్రభో

నంద్యాల. జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి: సీలింగ్ యాక్ట ప్రకారము నిరుపేదలైన వారిక చాలా కాలం క్రితము డికెట్ కింద భూములను పంపిణీ చేశారు వాటిని పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని నంద్యాల తహశీలుదారు శ్రీనివాసలును శుక్రవారము దళిత నిరుపేదలు వినతి పత్రము అందించారు. నంద్యాల మండలంలోని బీమవరము, బ్రాహ్మణపల్లె కానాల. రాయమల్కూరు గ్రామాల్లో గత 20సంవత్సరాల క్రితము నిరుపేద దళితులకు సీలింగ్ యాక్ట ప్రకారము డికెటపట్టా భూములను ఇవ్వడము జరిగింది. అయితే వాటికి సంబందించి తాము 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటు అనుభవము కింద ఉన్నాము కాని వాటిని తమకు పూర్తి హక్కును కల్పించకుండా నేటికి పట్టాదారు పాస్ బుక్కలు ఇవ్వలేదని చెప్పారు. నిరుపేదల ప్రభుత్వం రానేవచ్చిందికావున ఈసారి అయిన మాకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజు, వెంకటేశ్వర్లు, పౌలయ్య, రాయుడు, మరియమ్మ, పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- చదువుతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్ సాధ్యం
- ఎంపీడీఓ వాసుదేవగుప్త, ఎస్ఐ నాగార్జునరెడ్డి

గడివేముల, జనవరి24, ప్రభాతవార్త: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, చదువుతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఎంపీడీఓ వాసుదేవగుప్త, ఎస్ఐ నాగార్జునరెడ్డి, బాలల సంక్షేమ కమిటీ సభ్యుడు వెంకట రమణయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినీల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జాతీయ బాలికా పిల్లల అవగాహన కార్యక్రమం (ఎన్‌జీసీఏపీ), బాల్య వివాహాలు వంటి అంశాలపై దృష్టి సారించి, బాలికల భద్రత, సాధికారత కోసం అవగాహన పెంచడం, వాదించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాల గురించి, బాలికల ఆరోగ్యం, విద్య, మొత్తం శ్రేయస్సుపై దాని ప్రభావాల గురించి సమాజాలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. బాలికలు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకుని సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి, ఏపీ మోడలల్‌స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, కేజీబీవీ పాఠశాల హెచ్ఎం రుబీనా అఫ్రీన్, గడివేముల సచివాలయ మహిళా పోలీసు మల్లిక తదితరులు పాల్గొన్నారు.

నేతన్నల చీరలు అమోఘం

కోడుమూరు,జనవరి 24, ప్రభాతవార్త ఃి పట్టుచీరల తయారీపై కోడుమూరులో ఉన్న చేనేతలు తయారు చేసి చీరలు అమోఘమని 20 సూత్రాల ప్రొగ్రామ్ ఛైర్మన్ లంక దినకర్ అన్నారు. కర్నూలు జిల్లా ఈ పర్యటనలో భాగంగా ఆయన కోడుమూరు పట్టణంలో ఉన్న నేతన్నలను కలిసారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన కళను ఎన్నటికీ చెదరలేనిదన్నారు. ఈ కళ తరువాతి తరాలకు కూడా చెక్కు చెదరనిదిగా నిలువాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి చేనేత కార్మికులు తయారు చేసిన పట్టు చీరలను పరిశీలించారు. అలాగే ఈ వృత్తిపై ఆధారపడి బతుకులు ఈడుస్తున్న వారి గోడును ఆలకించి వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తానన్నారు. తానిక్కడికి రావడానికి ఇక్కడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి కోడుమూరు నేతన్నలు తయారు చేసిన కళను ఒక్క సారి మాడాలని సూచించడంతో మరో మాట మాట్లాడకుండా వచ్చానన్నారు. అయితే ఇక్కడ పట్టుదారాలతో తయారు చేసిన చీరలు తనను అబ్బురపర్చిందన్నారు. ఇంతటి నైపుణ్యం ఉన్న కార్మికుల గొప్పతనాన్ని దేశంలోనా నలుమూలలకు వ్యాపిస్తానన్నారు. ఎంతో కాలం నుంచి చేనేత వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న కుటుంబాలను ఆదుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా రాబోయే మూడు నెలల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలులోకి తీసుకురాబోతున్నామన్నారు. గతంలో చేనేత కార్మికులకు అందించే సంక్షేమ పథకాలను కూడా అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్మికులకు భీమా సౌకర్యాలు,వైద్య సదుపాయాలుతో పాటు వారు తయారు చేసిన చీరలకు గిట్టుబాటు ధరలు కల్పించే ఆలోచన చేస్తున్నామన్నారు. గతంలో ఉన్న సొసైటీల పాలనతో రాజకీయాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని, ఇక నుంచి సొసైటీలకు ఎన్నికలను నిర్వహించే పద్ధతులను ఎత్తివేస్తున్నామని, కార్మికులే యాజమాన్య వ్యవస్థను తీసుకొస్తున్నామని చెప్పారు. లంక దినకర్‌కు వినతుల అందజేత ఃి చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికుల పరిస్థితులు నేడు ఆధ్వాన్యంగా మారాయని ఇక్కడి చేనేత కార్మికులు మాదవస్వామి,వెంకటేశ్వర్లు లంక దినకర్ వినతులను అందజేశారు. గతంలో మాస్టర్ వివర్స్‌తో చేనేతలకు జీవినం సాగించే వారని, నేడు మాస్టర్ వీవర్స్ కూడా చేనేత వృత్తులను వదులుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వృత్తికి జీవం పోయాలంటే తాము తయారు చేసిన చీరలకు ఇక్కడే కొనుగోలు చేసుకునే విధంగా మార్కెట్ వ్యవస్థను తీసుకురావాలని కోరారు. అంతే గాక వారు ఎదుర్కొంటున్న సమస్యలను లంక దినకర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సుధాకర్,స్థానిక బిజెపి వెలుపుల గోపాల్, స్నేహ వినాయక కమిటి సభ్యులు నర్రా నాగేశ్వరరావు, ఆలయ కమిటి సభ్యులు సూర్యారెడ్డి,సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ముగిసిన న్యాక్ బృందం సందర్శన

నందికొట్కూరు,జనవరి 24,ప్రభాతవార్త: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత మూడు రోజులుగా న్యాక్ బృందము సందర్శన ముగిసింది. ఇందులో భాగంగా వారు జాతీయ సేవా విభాగం,మహిళా సాధికారత, ఐక్యూ,ఏసి పరిశోధన, వ్యాయామశాల మరియు సోలార్ ప్యానల్స్ మొదలైన విభాగాలను పరిశీలించి కళాశాల అధ్యాపకులకు, సిబ్బందికి కళాశాల పురోభివృద్ధికి న్యాక్ బృందం అధ్యక్షులు విశ్రాంత వి.సి.డా.రాజేష్ కుమార్‌సింగ్ దకారే, సమన్వయకర్త విశ్రాంత అచార్యులు డా.ప్రియం పీకే, సభ్యులు రాజేష్ లటాని తగిన సలహాలు, సూచనలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఆర్.సునీత, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో న్యాక్ బృందానికి శాలువ మెమోంటోలతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల ఫిట్‌నెస్ టెస్టులను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదు..!

:- సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ

ఆలూరు,జనవరి 24,ప్రభాతవార్త: డ్రైవింగ్ టెస్ట్,వాహనాల ఫిటెనెస్ టెస్టులను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ అన్నారు. సిఐటియు ఆలూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ గ్రామాల ఆటో కార్మికులు ఆలూరు బస్టాండ్ సెంటర్‌లో ఆటో స్టాండ్ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా ఆ సంఘం జెండాను సిఐటియు జిల్లా నాయకులు నారాయణస్వామి ఆవిష్కరించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి హనుమంతు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ,ఆటో కార్మిక సంఘం సిఐటియు ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్‌లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా బాగా పట్టాయని కేంద్ర ప్రభుత్వం జీఓ నెంబర్ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భారత న్యాయసంహిత చట్టం వల్ల అనేకమంది డ్రైవర్లు జైలు పాలయ్యే పరిస్థితి నెలకొందని ఏటీఎస్ ఎంతో భారతీయ కార్యలయాలను వ్యక్తులను వాహనాల వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసుకోవడం ఏ విధానం వల్ల అనేకమంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే సిఐటిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మార్చి 24న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కృష్ణ,డివైఎఫ్ఐ నాయకులు మైన,ఆటో యూనియన్ నాయకులు సద్దాం,సుంకన్న,బిడి,శివ,తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుంటున్న రైతులు..

కోసిగి, జనవరి 24, ప్రభాతవార్త: మండలంలోని పశు సంవర్ధక శాఖ ఏర్పాటు చేస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం పరుచుకుం టున్నారు..ఇందులో భాగంగా మండల కేంద్రమైన కోసిగి పశువైద్యశాలలో పశు ఆరోగ్య శిబిరంను ఏర్పాటు చేసారు..ఈ కార్యక్రమంలో భాగంగా గొర్రెలు, మేకలను, పరిక్షించి వాటికి నట్టల నివారణ మందులు పట్టారు.. అనంతరం పాడి రైతులకు ఏదాదికి ఒక దూడ, కృత్రిమ గర్భదారణ ద్వారా కేవలం ఆడపెయ్యిలు పుట్టే పద్ధతి, ఉపాధి హామి పథకం ద్వారా గడ్డి పెంపకం వంటి కార్యక్రమాల గురించి వివరించారు..ఈ పశుఆరోగ్య శిబిరంలో 28పశువులకు సాధారణ చికిత్సలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు 7, చూడీ పరీక్షలు 6, లతో పాటు 60 పశువులకు నట్టల నివారణ మందులు, 8దూడలకు నట్టల నివారణ మందులు, 150 గొర్రెలకు మందులు తాపడం జరిగింది..ఈ కార్యక్రమంలో మొత్తం 50 మంది రైతులు పశువైద్యసేవలను వినియోగించుకున్నారు.. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ జాఫర్, భీమ్‌రావు అంబేద్కర్, ఓఎస్ బ్రహ్మయ్య, స్వరాజ్‌కుమార్, జగన్నాధం, తదితరులు పాల్గొన్నారు..

ఆడపిల్ల చదువు వారి ఉజ్వల భవిష్యత్తుకు సాకారం అవుతుంది

కర్నూలు హాస్పిటల్, జనవరి 24, ప్రభాతవార్తఃి ఆడపిల్లలు చదువుకోవడం వల్ల వారు ఆర్థికస్వావలంబన సాధించి వారికి ఉజ్వల భవిష్యత్తు సాకారం అవుతుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.పి శాంతికళ అన్నారు. శుక్రవారం బాలిక దినోత్సవం పురస్కరించుకొని ఇందిరాగాంధీ మెమోరియల్ ప్రభుత్వ పాఠశాల యందు బాలికా సాధికారత-ఉజ్వల భవిష్యత్తు అనే నినాదంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యంలో ఆడపిల్లలను రక్షిద్దాం-ఆడపిల్లలను చదివిద్దాం (బేటి పడావో-బేటిబచావో) మరియు కిశోరబాలికల్లో పోషకాహార ప్రాముఖ్యత అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదివిద్దాం మరియు ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు. అనంతరం డా.నాగప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమే స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షా ఉండకూడదు నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏవిషయంలోను తక్కువ కాదన్నారు. ఈకార్యక్రమంలో డెమో శ్రీనివాసులు శెట్టి, డిప్యూటి డెమో చంద్రశేఖర్‌రెడ్డి, ఆరోగ్యవిద్యా బోధకురాలు పద్మావతి, సుమలత, పాఠశాల హెచ్ఎం శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆత్మగౌరవంపై వక్తృత్వ పోటీలు

నంద్యాలటెక్కె, 24 జనవరి, ప్రభాతవార్త: జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాలలో బాలికల ఆత్మగౌరవంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ, మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, డా.రామకృష్ణారెడ్డి, డాక్టర్ సి.మధుసూదన్‌రావుతోపాటు వైద్యురాళ్లు జో యతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన బాలికలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్య క్రమంలో వైద్యులు లక్ష్మీసౌజన్య, డా.వసుధ, డా.నాగమణి, డా.నర్మద, డా.సుసుమ, అరిఫాభాను, నాగరేఖ, పి.సునీత, రాధిక, శిల్పా, రామకృష్ణ విద్యాసంస్థల ఏఓ విజయకుమారితోపాటు డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ పనిల్‌కుమార్, కోశాధికారి సురేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జండర్ ఇన్‌క్వాలిటిపై అవగాహన కార్యక్రమం

-ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి

రుద్రవరం, జనవరి 24, ప్రభాతవార్తఃి మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి అధ్యక్షతన, ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో జండర్ ఇన్‌క్వాలిటి బాలల హక్కుల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ బాలికలకు సంబంధించిన స్ట్రీన్స్ గురించి వివరం చడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అమరరాజా కంపెనీ గ్రోత్ కారిడార్ వారి మెగా జాబ్‌మేళా

కర్నూలు అర్బన్, జనవరి 24, ప్రభాతవార్తఃి అమర రాజ కంపెనీ గ్రోత్ కారిడార్ వారి మెగా జాబ్ మేళా 25-01-2025 శనివారం నంద్యాల చెక్ పోస్టు దేవి ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వారు తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 400 అపరేటర్లు మరియు అప్రెంటిస్‌షిప్ ట్రైనీ ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు జరుగుతున్నాయని తెలిపారు. అభ్యర్థుల విద్యార్హతలు టెన్త్, ఇంటర్, ఐటిఐ వయస్సు 16 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు గల వారు అర్హులన్నారు. ఇంటర్వ్యూలో సెలెక్ట అయినవారికి స్టైఫండ్ కింద నెలకు రూ. 12,000 - 15,000 వరకు ఉంటుందని భోజన వసతి కల్పిస్తారన్నారు. సెలెక్ట అయిన వారు అమర రాజా గ్రోత్ కారిడార్, నూనె గుండ్లపల్లి గ్రామం, బంగారుపాలెం మండలం, చిత్తూరు జిల్లా నందు ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. జాబ్‌మేళాలో పాల్గొనే అభ్యర్తులు రిజిస్ట్రేషన్ల కోసం 8978913164, 9505370706 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికల సాధికారత- పావని

జూపాడుబంగ్లా, జనవరి 24, ప్రభాతవార్త: బాలికల హక్కులు, విద్య, మరియు శ్రేయస్సు గురించి అవగాహన పెంచడమే జాతీయ బాలికా దినోత్సవం ముఖ్యలక్ష్యమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పావనిరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రకాశవంతమైన భవిష్యత్తు కోసం బాలికలకు సాధికారత పై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ,అనంతరం ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ బాలికల హక్కులు, విద్య,శ్రేయస్సు గురించి అవగాహన పెంచడం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. లింగ- ఆధారిత వివక్షతను రూపుమాపడం, సమాజంలో బాలికల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాల్సిన అవసరం ముందన్నారు.బాలికల సాధికారత పై దృష్టిపెడదంతో వారు తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించి సమాజానికి తోడ్పడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, బాలికలు పాల్గొన్నారు.

కోడుమూరులో ఓటర్ దినోత్సవంపై ర్యాలీ

కోడుమూరు,జనవరి 24, ప్రభాతవార్త ఃి ఓటర్ దినోత్సవ వేడుకలు శుక్రవారం కోడుమూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా స్థానిక తాహశీల్దార్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో కెవిఆర్ కళాశాల విద్యార్థులతో పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహిం చారు. స్థానిక పాత రెవెన్యూ క్వార్టర్ నుంచి కోట్ల సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీల్లో ఓటర్ ఆవశ్యకతను వివరిస్తూ విద్యార్థులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం కోట్ల సర్కిల్ దగ్గర అధికారులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎసి రాముడు, డిప్యూటీ తాహశీల్దార్ రామాంజినేయులు,వీఆర్వోలు ఎల్లప్ప, పరమేష్,మధు,కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ గోట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అడ్డుకోవాలి - హెచ్ఎం సుంకన్న

కొలిమిగుండ్ల, జనవరి24, ప్రభాతవార్త: ఆడపిల్లలను జననాన్ని ప్రోత్సహించి వారి అభివృద్ధి, చదువుకు ప్రతిఒక్కరు సహకరించాలని కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం.సుంకన్న అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్ఎం సుంకన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి స్థానిక ఉన్నత పాఠశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలను తల్లిదండ్రులు భారంగా భావిస్తున్నారని కాని వారు చదువుకునేందుకు సహకరిస్తే ఉన్నత స్థితికి చేరి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువస్తారని ఆయన అన్నారు. నేడు ఎంతో మంది మహిళలు ఉన్నత స్థితికి చేరి దేశంతోపాటు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చిన వారు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. బాలికలను పురుషులతో సమానంగా పెంచాలని ఆయన తల్లిదండ్రులను సూచించారు. నేడు ప్రభుత్వాలు బాలికల విద్య కోసం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. చిన్న వయస్సులో బాలికలకు వివాహం చేస్తే అనేక అనర్థాలకు దారితీస్తుందని కావున తల్లిదండ్రులు బాలికల చదువుకు ప్రోత్సహిస్తూ వారి ఎదుగుదలకు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలి - పశువైద్యాధికారి రమేష్‌బాబు

కొలిమిగుండ్ల, జనవరి24, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని కమ్మవారిపల్లె, మీర్జాపురం గ్రామాల్లో శుక్రవారం పశువైద్య శిబిరాలను నిర్వ

బాల్య వివాహాల నిర్మూలనపై ఆదర్శ గ్రామంగా సంజీవనగర్‌తాండ

: జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌కు ప్రశంస పత్రం
: పూలమాలలు, శాలువలతో డిఎస్పీ నాగునాయక్‌కు ఘన సన్మానం

ఆత్మకూరు,జనవరి24, ప్రభాతవార్త:
గిరిజన తాండలలో బాల్య వివాహాల నిర్మూలనపై ఆదర్శ గ్రామ పంచాయతీగా సంజీవనగర్ తాండ నిలవడం హర్షించదగ విషయమని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సంజీవనగర్ తాండలో నిర్వహించిన ప్రపంచ బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై య్యారు. ముందుగా గ్రామ సర్పంచ్ నాగునాయక్, మహిళ పోలీసు డిఎస్పీని గౌరవ ప్రదంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో 22 గ్రామాలలో సంజీవనగర్ తాండ ఒకటి అని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల నుంచి గిరిజన తాండలో ఒక బాల్య వివాహం కూడా నమోదు కాకపోవడం మంచి శుభపరిణామని గుర్తు చేశారు. బాల్య వివాహాలు నిర్మూలించే విదంగా తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. తమ పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులపైనే ఆదారపడి ఉందన్నారు. సమాజంలో చట్టాలపై చదువుతో పాటు బాలబాలికలు విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ నాగునాయక్ ఆయన కూమారుడు శివశంకర్ నాయక్ చేసిన సేవలు మరవలేనివి అని కొనియడారు. గ్రామ అభివృద్ధితో పాటు బాల్య వివాహాల నిర్మూలనపై గ్రామ సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకోని అని గిరిజన తాండలకు ఆదర్శంగా నిలిచారని వివరించారు. డిఎస్పీ చేతుల మీదుగా పూలమాలలు, ప్రశంస పత్రాన్ని అందజేసి గ్రామ సర్పంచ్ నాగునాయక్‌ను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఈఓఆర్‌డి బాలు నాయక్, ఎంపిటిసి, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి లావణ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐసిడిఎస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక ప్రయోగశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది

కర్నూలు హాస్పిటల్, జనవరి 24, ప్రభాతవార్తః
ప్రతిష్టాత్మకమైన జనత స్కిల్ ల్యాబ్ స్టూడెంట్స్ నాలెడ్జ్‌యాడ్ స్కిల్ డెవలప్‌మెంట్ కొరకు ఈ స్కిల్ ల్యాబ్ ఎంతగానో ఉపయోడపడుతుందని అడిషనల్ డిఎంఈ అండ్ ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో జనిత మోన్ స్కిల్ ల్యాబ్‌ను డా.చిట్టి నరసమ్మ, డా.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు నిజ సమయంలో చూడగలిగే వ్యాధి లక్ష్యాలను మరియు పరిస్థితులను తెలుసుకోవడానికి ఈ ఆధునిక ప్రయోగశాల ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆక్సిడెంట్ పేషెంట్స్‌కు మరియు డెలివరీకు వచ్చే పేషెంట్లకు వైద్యం ఎలా అందించాలి అనే దానిపై బొమ్మల ప్రొగ్రామ్ ద్వారా నర్సింగ్ విద్యార్థులకు అవగాహన ఉండేందుకు ఈ అధునాతన బొమ్మల ల్యాబ్‌ను ప్రారంభించామన్నారు. కార్యక్రమానికి నర్సింగ్

కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ మంజుల రాణి, వైస్ ప్రిన్సిపాల్ వి ధనలక్ష్మీ, టూటర్స్ శోభారాణి, శాంతి భవాని,మంజుల,సరళ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి "వార్త"

కర్నూలు అర్బన్, జనవరి 24, ప్రభాతవార్తః
ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి వార్త దినపత్రిక కృషిచేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్ జయలక్ష్మీ అన్నారు. ఈసందర ర్భంగా వార్త క్యాలెండర్‌ను మార్కెట్ కార్యదర్శి జయలక్ష్మీ చేతులమీదుగా అవిస్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అసిసె ర్టంట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, యుడిసి కిషన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసిన పత్రిక వార్త

- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి

చిప్పగిరి,జనవరి 24,ప్రభాతవార్త
నిజాలను నిర్భయంగా ప్రజల పక్షాన నిలబడి రాసే పత్రిక వార్త తెలుగు జాతీయ దినపత్రిక అని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. శుక్రవారం తెలుగు జాతీయ దినపత్రిక వార్త 2025నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ఎన్నో పత్రికలు పుట్టుకొచ్చిన వార్త పత్రికకు మాత్రం ఒక ప్రత్యేకత ఉందన్నారు. వార్త పత్రికలో వార్తలు వస్తే ప్రజల్లో ఒక నమ్మకం అంటూ ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు కానీ, రైతులకు సంబంధించిన ఏవైన వార్త పత్రికలో వస్తే ప్రజలు నమ్మి విశ్వాసం చూరగొన్న పత్రిక వార్త అన్నారు. వార్త దినపత్రిక మరింత అభివృద్ధి చెంది ప్రజల పక్షాన నిలిచి అనేక సేవలను పత్రిక ద్వారా అందచేస్తున్న యాజమాన్యానికి పత్రిక విలేకర్లకు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ వైకాపా యువజన విభాగం అధ్యక్షులుగా యన్.అశోక్‌కుమార్‌రెడ్డి

వెల్దుర్తి,జనవరి24,ప్రభాతవార్త
పత్తికొండ నియోజకవర్గం వైకాపా యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులైన వెల్దుర్తి మండలం ఎస్.బోయినపల్లి గ్రామ వైకాపా నాయకులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి శుక్రవారం కర్నూలు నగరంలోని ఆమె స్వగృహంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాట శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవికి అశోక్‌కుమార్‌రెడ్డి పూలబోకె ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు.తమపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు పార్ట అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తానన్నారు.క్రిష్ణగిరి మండలం సంగాలకు చెందిన కురువ రామక్రిష్ణను నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షులుగా నియమించారు.ఇతను సైతం మాజీ ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా వెల్దుర్తి మండలం నుంచి పత్తికొండ నియోజకవర్గానికి సోషల్ మీడియా అధ్యక్షులుగా గట్టు ఆరిఫ్(జి.యస్.ఎం.డి.ఆరిఫ్)ను,పంచాయతీ రాజ్ విభాగానికి అల్లగుండు ఎం.శ్రీరాంరెడ్డి,వైఎస్సార్‌టియూసి విభాగానికి ఎస్.వెంకటక్రిష్ణారెడ్డి,ఆరీ ట్ఐ విభాగానికి డి.నవీన్‌కుమార్ లను నియమించారు.వీరంతా వెల్దుర్తి మండలానికి చెందిన వారే.తమ నియామకానికి సహకరించిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవికి,నాయకులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

మార్కెట్ యార్డు నందు వడ్లు క్రయ విక్రయాలు

కర్నూలు అర్బన్, జనవరి 24, ప్రభాతవార్తః
కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యాలయంలో మారె ట్‌యార్డు నందు పంట ఉత్పత్తులైన వడ్లు క్రయ విక్రయాలపై రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ప్రాంతీయ సంయుక్త మార్కెంటింగ్ సంచాలకులు కడప సి రామాంజనేయులు మరియు మార్కెట్‌యార్డు కార్యదర్శి ఆర్ జయలక్ష్మీలు పాల్గొన్నారు. రైస్‌మిల్లర్లతో సమావేశం అనంతరం కర్నూలు మారె ట్ యార్డు నందు వడ్లు పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు ప్రారంభించడానికి మార్కెట్‌యార్డు అధికారులు మరియు రైస్‌మిల్లర్లు సుముఖత వ్యక్తం చేయడం జరిగిందని మార్కెట్‌యార్డు అధికారులు తెలిపారు ఈకార్యక్రమంలో రైస్ మిల్లర్లు, మార్కెట్‌యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీకి మరో 50 మంది ఎమ్మెల్యేలు.. కేంద్రం గ్రీన్ సిగ్నల్..?

: 2026 లో డీ లిపిటేషన్..? ఆనందోత్సాహంలో ఆశావాహులు..!

ఏపీలో నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించి కదలిక వచ్చింది. ఇది 2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన ఖాయమని అందుకు కేంద్రం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. వాస్తవానికి 2014 రాష్ట్ర యువజనతోనే నియోజకవర్గాల పునర్విభజన జరిగి ఉండాలి కానీ కొన్ని కారణాలవల్ల ముఖ్యంగా జన గణ మనతోపాటు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తర్వాతనే పునర్విభజన అని సంకేతాలు వచ్చాయి. అయితే జనగణనతో పాటు మహిళా బిల్లు ఆమోదం పొందడంతో 2026 లో నియోజకవర్గ పునర్విభజన ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అదే జరిగితే ఏపీలో అదనంగా మరో 50 అసెంబ్లీ స్థానాల సంఖ్య 225 కు చేరే అవకాశం ఉంటుంది. ఈ పునర్విభజన జరగాలని దానికి సంబంధించిన ఫైలును కదిలించాలని చాలామంది రాజకీయ ఆశావాహులు ముఖ్యమంత్రి వద్ద ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.

నంద్యాల, జనవరి 24, ప్రభాతవార్తప్రతినిధి
విభజన చట్టంలో 2014లో రాష్ట్ర విభజన రాష్ట్రాలు విడి పోయాయి. దానితో 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 పార్లమెంటు స్థానాలతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడింది.ఇక తెలంగాణాకు సంబందించి117 అసెంబ్లీస్థానాలతో పాటు 17 లోక్ సభ స్థానాలుమిగిలాయి.ప్రత్యేక పరిస్తితుల్లో రాష్ట్ర విభజన జరుగడముతో పాలనా వికేంద్రీకరణ అవసరమని అప్పటి విభజన బిల్లులో స్పష్టం చేశారు. నియోజక వర్గాల పునర్విభజన తో నియోజక వర్గాల సంఖ్య పెరగాలి అందులోపొందువరచారు. కానీ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అవుతున్న నియోజక వర్గాల పునరవ్యజన జరుగలేదు.నియోజక వర్గాల పెంపు అనివార్యమని తెలుస్తోంది.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా సిద్దంగా ఉన్నట్లు సమాచారము.ప్రతి పార్లమెంటు స్థానములో రెండు అసెంబ్లీ సీట్లు ఉండాలని ప్రతిపాదనతో ఈ పునర్విభజన జరుగుతోంది.ఏపిలో 25 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి ప్రతి పార్లమెంటు స్థానములో ఏడు అసెంబ్లీ సీట్లు ఉంటాయి. ఈ లెక్కన 175 స్థానాలు కొనసాగుతున్నాయి. నియోజక వర్గాల పునర్వి విభజన నేపధ్యములో ప్రతి లోక్ సభ స్థానంలో పరిదిలోరెండు అసెంబ్లీ సీట్లు పెంచాలన్న ఆలోచన ఉంది. 2026 ద్వీతీయ యార్థములో పునర్విభజన ప్రక్రియ ప్రారంభ కానుందనితెలుస్తోంది. వీలైంతన త్వరలో పునర్వవిభజన ప్రక్రియను పూర్తి చేసి కొత్త అసెంబ్లీ నియోజక వర్గాలను ప్రకటించాలని కేంద్రము బావిస్తోంది.కొద్ది రోజుల్లో జన గననతో పాటు మహిళా బిల్లుకూడా అమోదము పొందనుంది. 2025లో జనగణను పూర్తి చేసిన వెంటనే మహిళా బిల్లును సైతము అమోదము పొందాలని ప్రభుత్వం బావిస్తోంది. అటుతర్వాత నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభము కానుంది. ఇది జరుగాలని అయానియోజకవర్గల్లో ద్వితీయ శ్రేణి నాయకులు ఎంతో ఉత్సాహముతో ఉరకలేస్తున్నారు. నంద్యాల పార్లమెంటు పరిదిలో రెండు నియోజక వర్గాలు ఖచ్చితంగా పురుగుతాయని మేదావులు

అంటున్నారు. అందులో నంద్యాల 2 అలాగే గతంలో 2009లో కోల్పోయిన కోవెలకుంట్ల నియోజక వర్గంలో మళ్లీ వస్తుందనే బావన జిల్లాఒ. కొనసాగుతుంది. ఈ కోవెలకుంట్ల నియోజక వర్గం నాటి బ్రిటీషు పాలన కాలం నుండి ఒక పిరకాగా ఉండేదిన అలాగే సమితీలో వచ్చిన కూడా కోవెలకుంట్ల సమితిగా కొనసాగేది ప్రస్తుతము ఉన్న అళ్లగడ్డ, బనగానపల్లె పాణ్యంలు కూగ ఈ కోవెలకుంట్ల పిరకా పరిదిలో ఉండేవని పెద్దలు అంటున్నారు. అలాగే దీనికి ఎంతో పేరు ప్రఖ్యాతులు కూడా ఉన్నాయి అంగ్లేయులను ఎదిరించి నిలబడ్డ రేనాటి వీరుడ నరసింహారెడ్డి పుట్టిన గడ్డగా, అలాగే డొక్కల కరువుగా కూడా నాల్గు జిల్లాకు అన్నదానముతో పాటు వారి పశువులను సంరక్షించి తిరుగు ప్రయాణములో వారిక కావల్సిన వాటిని సమకూర్చిన బుడ్డా వెంగళరెడ్డిని కన్నపుణ్యభూమిఈ కోవెలకుంట్ల అలాంటి దానిని 2009లో అనాలోచిన చర్యలు వల్ల నియోజక వర్గం కేవలము మండల కేంద్రముగా నిలిచి పోయింది. అయితే 2026 నియోజక వర్గాల పునర్విభజనలో ప్రారంభము అయితే రాష్ట్రంలో మొదటిగా ప్రకటించే నియోజక వర్గం రేనాటి గడ్డగా పేరు గాంచిన కోవెలకుంట్లనే అని చెప్పాలి. దీనికితో తోడు ఈ నెలలో ఎంతో మంది రాజకీయ ఆశావాహులను కన్నది ఇక్కడ అవకాశాలు లేక పక్క జిల్లాలు నియోజక వర్గాల్లో ల తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇదే జరిగితే ఇక్కడ ఉన్న నాయకులు మరెక్కడే లేరు.చూద్దాం రేనాటి గడ్డ మళ్లి పూర్వ వైభవాన్ని సంచరించుకుంటోదో మరి కాలమే నిర్ణయించాలి?

వైద్యచికిత్సలు పొందుతున్న వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

వెల్దుర్తి,జనవరి24,ప్రభాతవార్త
అనారోగ్యంతో కర్నూలు నగరంలోని ప్రభుత్వ,ప్రైవేట్ వద్యశాలల్లో చికిత్స పొందుతున్న వైకాపా నాయకులను,వారి కుటుంబసభ్యులను శుక్రవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పరామర్శించారు. వారు చికిత్స పొందుతున్న కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆగవేళి వైకాపా నాయకులు బోయినిస్వామి కుమార్తెను,కర్నూలు అగ్రసేని హాస్పిట్‌లో కర్లకుంట చిన్నశివన్నను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పరామర్శించి ధైర్యం చెప్పారు.బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆమె వైద్యులను కోరారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినీకి డెంగీ జ్వరం

వెల్దుర్తి,జనవరి24,ప్రభాతవార్త
వెల్దుర్తి పట్టణ సమీపంలోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ రాణికి డెంగీ జ్వరం వచ్చింది.రాణి అనే విద్యార్థినీ గత 3 రోజులుగా జ్వరంతో బాధపడు తుంది. పాఠశాల సిబ్బంది విద్యార్థినీ రాణిని శుక్రవారం వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలకు తీసుకెళ్లి వైద్యపరీక్షలు చేయించారు.వైద్యులు పరీక్షించాక డెంగీ జ్వరం అని నిర్ధారించారు.ఈ విద్యార్థినీ వెల్దుర్తి మండలంలోని సూదేపల్లి గ్రామానికి చెందిన చిన్నారి కావడంతో తల్లితండ్రులు తెలుసుకొని వెల్దుర్తి వైద్యశాలకు చేరుకొని తమ కుమార్తెకు సేవలు అందిస్తున్నారు.గురుకుల పాఠశాలలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి విదా ర్థినీలకు వైద్యపరీక్షలు చేయించాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

రహదారే...చెంత డంపింగ్‌యార్డు

కొత్తపల్లె, జనవరి 24, ప్రభాతవార్తః
మండల పరిధిలోని దుద్యాల చెత్తకేంద్రం సమీపంలో రహదారి పక్కనే చెత్త డంపింగ్ చేయడంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో చెత్త సేకరించి చెత్త కేంద్రం తడిచెత్త పొడిచెత్త వేరు చేసి ఎరువులను తయారుచేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో అవి నిర్లక్ష్యం అవుతున్నాయి. దుద్యాల గ్రామంలో సేకరించిన చెత్త రహదారి పక్కనే వేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారి పక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

కొలనుభారతి వసంత పంచమి వేడుకలకు కలెక్టర్‌కు ఆహ్వానం

కొత్తపల్లె, జనవరి 24, ప్రభాతవార్తః
రాష్ట్రంలో ఏకైక సరస్వతి క్షేత్రమైన కొలనుభారతిలో ఫిబ్రవరి 2న జరిగే వసంత పంచమి వేడుకలకు రావాలని ఎమ్మెల్యే జయసూర్య, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లుయాదవ్, శివపురం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్‌లు కలెక్టర్ రాజకుమారిని కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. వారు ఆలయ అభివృద్ధికి వసంత పంచమి ఏర్పాట్ల గురించి ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

- సీఐ రమేష్‌బాబు

కొలిమిగుండ్ల, జనవరి24, ప్రభాతవార్త:
ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై సీఐ రమేష్‌బాబు అవగాహన కల్పించారు. అనంతరం సీఐ రమేష్‌బాబు, పోలీస్ సిబ్బంది మరియు కొలిమిగుండ్ల హెల్పింగ్ హ్యాండ్ సభ్యులతో కలిసి హెల్మెట్‌లు ధరించి బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రాణాలు ఎంతో విలువైనవని ద్విచ క్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. కొంత మంది ద్విచక్ర వాహనదారులు అతివేగంగా ప్రయాణించి ప్రమాదాలకు గురై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడి అవయవాలు కోల్పోవడం వంటి సంఘట నిత్యం మనం చూస్తున్నామన్నారు. అలాగే మైనర్లకు వారి తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఆయన సూచించారు.

ఘనంగా అహోభిలేషుని పార్వేట వేడుకలు

రుద్రవరం, జనవరి 24, ప్రభాతవార్తః
మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో రెండవ రోజు పార్వేట వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పార్వేట ఉత్స వాల్లో భాగంగా గ్రామంలోని అయా కాలనీల్లో ముందస్తుగా ముస్తాబు చేసిన తెలపు లపై ఉత్సవమూర్తులు కొలువుదీరగా అయా తెలపుల యజమానులు వారి కుటుంబాలు, భక్తాదులు తెలపులపై కొలువుదీరిన ఉత్సవమూర్తులకు ఘనంగా అర్చకులు మధుస్వామి చేతుల మీదుగా పూజలు నిర్వహించారు. ఈపార్వేట ఉత్సవం సందర ర్భంగా జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో వృషభాలకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన వృషభరాసుల యజమానులకు జగన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈపార్వేట ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వరప్రసాద్ పోలీస్‌బందోబస్తు నిర్వహించారు.

బాలికలకు సమానంగా ప్రాధాన్యత ఇవ్వాలి..

: అంగనవాడి సూపర్వైజర్ వరలక్ష్మీమి..

మిడుతూరు జనవరి 24 ప్రభాతవార్త:
మండలంలోని కడుమూరు గ్రామంలోని జడ్పీ పాఠశాల నందు జాతీయ బాలకా దినోత్సవం సందర్భంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంగనవాడి సూపర్వైజర్ వరలక్ష్మీమి మాట్లాడుతూ బాలిక దినోత్సవం ముఖ్య ఉద్దేశం ఏమంటే అమ్మాయిలు ఇరువురికి విద్యను అందించడం చాలా ముఖ్యం. బాల్యవివాహాల వంటి ఆచారాలను అరికట్టడమే కాకుండా సమాజాభివృద్ధికి తోడ్పడడం, దీని ముఖ్య ఉద్దేశం. ముఖ్యంగా లింగం ఆధారంగా వివక్షత ఇళ్లలోనే మొదలు కావడం అందరికీ తెలిసిన విషయమే. బాలికలను వారి గృహాలలో సమానంగా చూసినట్లయితే కుటుంబం వారి విద్య వృత్తికి మద్దతుగా ఉంటే వారు సమాజంలో అభివృద్ధిలో ముందుకు సాగుతారు అన్నారు. బాల్య వివాహ నిషేధిత చట్టం, లింగ నిర్ధారణ చట్టం, అమలులో ఉన్నప్పటికీ ఆడపిల్లలకు భ్రూణ హత్యలు, 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. కనుక కిశోర బాలికలకు చైతన్యం కలిగించాలని ఉద్దేశంతో పాఠశాలల్లో భేటీ పడావో, బేటి బచావో, కిషోర్ వికాసం బాలిక దినోత్సవం వంటి కార్యక్రమాలలో పై విషయాలను అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బాలికలు చదువులు మానివేయకుండా ఉన్నత స్థాయి చేరుకునే వరకు విద్య కొనసాగించే విధంగా, ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రీ శిశుసంక్షేమ శాఖ వారి సహాయంతో తమకాలపై నిలబడాల విధంగా ముందుకు కొనసాగాలన్నారు. కాబట్టి అందరు సహాయ సహకారాలతో బాలికలు తమ అనుకున్న లక్ష్యాలను చేరుకొని సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉందని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని అంగన్వాడీ సూపర్వైజర్ అన్నారు. ఈ సందర్భంగా బాలికా సాధికారతపై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషోర్, గ్రామ సర్పంచ్ జీవరత్నం, పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్ సింగ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్నూలు | నంద్యాల
వార్త
25 జనవరి , 2025 శనివారం పేజీలు 4

కోట్లు విలువ చేసే సిసి.రోడ్లు,డ్రైనేజిలకు మంత్రి భూమి పూజ

నంద్యాల, జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల పట్టణంలో రాష్ట్ర న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ సుడిగాలి పర్యటన చేసి కోట్లాది రూపాయల విలువ చేసే సిసిరోడ్డు, డ్రైనేజిలకు భూమి పూజ చేశారు. శుక్రవారము రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ జిల్లా కేంద్రంలోని 35,వార్డులోని సలీమ్‌నగరు, 14వవార్డులోని సరస్వతినగరు, 24,25 వార్డులైన నౌమా నగరు 27వ వార్డు అయిన ఎబియన్ చర్చి అర్చిదగ్గర నూనపత సిసి రోడ్డు, డ్రైనేజి కాలువలకు మున్సుపాల్టి వాటర్ పైప్‌లైనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అదికారములోకి వచ్చిన తరావ్త అబివృద్దిపై దృష్టిపెట్టించారు.గత వైసిపి ప్రభుత్వంలో రోడ్డు కాలువలు మంచినీటి వసతి లేక ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. అ సమస్యలను గమనించిన తెలుగు దేశం అతదినేత చంద్రబాబునాయుడు అదికారములోకి వచ్చిన తర్వాతనమస్యను పరిస్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారము అంద్రప్రదేశ్‌ని నవ్యాంద్ర ప్రదేశ్‌గా తీర్చిద్దిద్దే దిశలో బాగంగా రాష్ట్రవ్యాప్తంగారోడ్లను కాల్వలను మునుసపాల్టి పైపులైన్ పనులను ప్రారంబించడము జరిగిందన్నారుఅందులో బాగంగనే నంద్యాలలో పలు వార్డుల్లో అబివృద్ది పనులకు శంకుస్థాపన చేయడము జరిగిందన్నారు. మరోవైపు పట్టణంలోని కుబ్రామశీదుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నంద్యాలో స్థానిక 25వవార్డు నందు గల కుబ్రా మశీదును నూతన హంగులత నిర్మించడానాకి ప్రభుత్వం ఇటీవలనిదులు మంజూరుడము జరిగిందన్నారు. ఈ రోజు దానికి కూడాశంకుస్థాపన చేయడము జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకుడు యన్‌యండి ఫిరోజ్,

మున్సుపల్ చైర్మన్ మాబున్సీసా, కమీషనరునిరంజన్‌రెడ్డి, కుబ్రా మశీదు కమటి సభ్యులు మరియు టిడిపి వార్డు అద్యక్షులు కౌన్సిలర్‌లు బాసిత్,,శ్రీదేవి, మహబూబ్‌వలి,మాజీ కౌన్సిర్లుఉ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లీసర్వే పనులు పగడ్బందీగా నిర్వహించాలి

: సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

గోనెగండ్ల జనవరి 24 ప్రభాతవార్త

గ్రామాలలో చేపట్టి రిసర్వే పనులు అధికారులు పగడ్బందీగా చేపట్టాలని ఎలాంటి అవకతవకలకు అస్కారం లేకుండా చూడాలని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్వ భరద్వాజ్ అన్నారు.గోనెగండ్ల మండలం రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైనందున శుక్రవారం రీ సర్వే సంబంధించిన అంశాలపై ఆయన అధికారులతో చర్చించారు.గ్రామంలోని రీ సర్వే జరుగుతున్న పోలాల దగ్గరకు వెళ్లి పరిశీలించారు.రికార్డులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి సర్వే పనులను సహకరించాలని కోరారు. భూసమస్యలు ఈ సర్వేతో పూర్తిగా తొలగిపోతాయన్నారు.నిర్ధేశించిన సమయానికి సర్వే పనుల పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి ఆదేశించారు.సర్వే లో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రీ సర్వే చేసిన విస్తీర్ణం,కొలతలు,సరిహద్దురాళ్లు ఏర్పాటు చేస్తామని వివరించారు.రైతులు ఈ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి,సర్వే డీటీ శిరిష,అబ్దుల్‌హమీద్, సబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న.. ఇటుక బట్టీల యాజమాన్యం..!?

- పచ్చని పంట పొలాలో వరిపాట్టు, బుడిదతో పంటలు సర్వనాశనం
- అనుమతులు లేని ఇటుకల బట్టీలపై అధికారుల మౌనం..?
- నిబందనలకు విరుద్దంగా బట్టీల పరిశ్రమలు ప్రారంభం
- ఆత్మకూరు మండలంలో విచ్చలవిడిగా ఇటుకల బట్టీలు

కర్షకుడి కష్టానికి అడుగు అడుగున నష్టమే వాటిలుతుందని చెప్పవచ్చు. ఒకవైపు ప్రకృతిని నమ్ముకొని వ్యవసాయం చేస్తున్న రైతన్నకు వరుడు కనకరిస్తే సిరుల పంటలు పండుతాయని రైతుల కలలు కన్న ఆశలు నిరాశాలే మిగులుతున్నాయి. మరోవైపు పర్యావరణం కలుషితం చేస్తూ పచ్చని పంట పొలాల మద్యలో వరి పాట్టు, బూడిద, దుమ్ము దూళికి చేతికి వచ్చిన పంట కళ్ళముందరనే సర్వనాశనం అవుతున్న తీరును చూసి రైతుకు కన్నీలు ఆగడం లేదు. ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న ఇటుకల బట్టీల పరిశ్రమలపై.. ప్రత్యేక కథనం..

ఆత్మకూరు,జనవరి24,ప్రభాతవార్త:

శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని వెంకటాపురం, కురుకుంద, కృష్ణాపురం, అమలాపురంతో పాటు పలు గ్రామాలలో రోడ్లపై ఎక్కడా పడితే అక్కడా ఇష్టారాజ్యంగా ఇటుకల బట్టీల పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని పర్యావరణంను కలుషితం చేస్తున్న తీరుపై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పుణ్యక్షేత్రాలకు వెళ్లే ప్రధాన రహదారులు ఈ మార్గాల వైపు ఉండడంతో పోగ, దుమ్ము, దూళితో అనారోగ్యాల పాలు కాక తప్పడం లేదు. రైతన్నలు కష్టపడి పంటలు సాగు చేసుకుంటున్న నేపధ్యంలో కొన్ని కోట్ట పచ్చని పంట పొలాల మద్యలో పర్యావరణంను కలుషితం చేసే విదంగా ఇటుకల బట్టీల పరిశ్రమలు కొనసాగుతున్నాయని చెప్పవచ్చు. జీవన ఉపాధి కోసం రకరకల ఇటుకల బ్రాండ్ పేరులతో అధిక దరలకు విక్రయిస్తూ వేల రూపాయాలు సొమ్ము చేసుకుంటున్నారు. మరో వైపు అనుమతులు లేని రైల్వే బొగ్గును కొనుగోలు చేసీ చీకటి వ్యాపారంగా ఇటుకల బట్టీల కేంద్రాలు నిర్వహిసు ్తన్న తీరుపై పలువురు పర్యావరణ ప్రేమికులు నిర్వహకులపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వలస కార్మికులతో ఇటుకల బట్టీల పరిశ్రమలోనే మగ్గుతున్న బాల్య జీవితాలు... అందరితో కలసి చదువు కోవాల్సిన వయస్సులో వలస కార్మికులతో మట్టి ముఖానికి రుద్దుకొని దుమ్ము దూళిలో తల్లిదండ్రులతో పాటు బాలుల విద్య జీవితం ఇటుకల బట్టీల పరిశ్రమలోనే మగుతున్నారని చెప్పవచ్చు. ఇతర జిల్లాల నుంచి వలస వచ్చిన కార్మికుల పిల్లలకు ఇటుకల బట్టీల యాజమానులు సంబందించిన గ్రామాలలో చదువు చెప్పించాల్సిన బాధ్యత వారిపై ఉంది. వీరితో పాటు ఏదైన జరగరాని ప్రమాదం జరుగుతే ఆ కుటుంబానికి అంతటికి ఇన్సురేన్సు భీమా సౌకర్యం కల్పించాల్సిన అవకాశం ఎంతైన ఉంది. అయితే ప్రభుత్వ నిబందనలను గాలికి వదిలి వేసి సంబందించిన అధికారుల కనుసైగలో ఇటుకల బట్టీలను ఎద్దెచ్చగా కొనసాగిస్తున్న తీరుపై విద్యార్థుల బాల్య జీవితం ఇటుకల బట్టీలకే పరిమితమైంది.

ఈ విషయపై ఆత్మకూరు తహశీల్దార్ రత్నరాధికను చరవాణి ద్వారా ప్రభాతవార్త వివరణ కోరగా... ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ నిబందనలకు విరుద్దగా నిర్వహిస్తున్న ఇటుకల బట్టీల యాజమాన్యలపై చర్యలు తీసుకునే విదంగా బట్టీలను తనీఖీ చేయడం జరుగుతుందని వివరించారు. ముఖ్యంగా ల్యాండ్ కన్వర్షన్ లేకుండా బట్టీలు నిర్వహించడం పర్యావరణంను కలుషితం చేయడం రైతన్నల పంట పొలాల మద్యలో ఇటుకల బట్టీల పరిశ్రమలు ఏర్పాటు చేయడం పంటి వాటిపై పరిశీలన చేస్తామని వివరించారు. వలసకార్మికులతో పాటు ఇటుకల బట్టీల పరిశ్రమలలో బాలుల చదువుతో చలగాటం ఆడుతున్న యజమాన్యంపై లేబర్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా తనీఖీలు చేపడుతామని వివరించారు.

గీత కులాలకు మద్యం షాపులు

: లక్కీ డిప్ ద్వారా కేటాయించిన జెసి డా.న వ్య

కర్నూలు, జనవరి 24, ప్రభాతవార్త : కర్నూలు జిల్లాలోని గీత కులాలకు రిజర్వ్ చేసిన పది (10) మద్యం షాపులను ఉపకులాల వారిగా యూనిట్ (షాపులు ఏర్పాటు చేసే ప్రాంతం) లను శుక్రవారం జాయింట్ కలెక్టర్ బి. నవ్య తమ కార్యాలయంలో వీడియో కవరేజ్ చేసి లాటరీ ద్వారా గీత ఉపకులాలకి అనగా గౌడ్ లకు కేటాయించారు. కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్, కృష్ణగిరి మండలం, కౌతాళం మండలం... ఈడిగలకు ఆదోని మున్సిపాలిటీ, ఆదోని రూరల్ మండలం, మద్దికెర, కోసిగి, చిప్పగిరి... గౌడ లకి యెమ్మిగనూరు మున్సిపాలిటీ షాపులను కేటాయించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మచ్చ సుధీర్ బాబు, ఇంచార్జ్ డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్ చంద్రహస్, రాజేంద్ర ప్రసాద్ మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు.. ఓటు కీలకం..!

- దేశాభివృద్ధికి సమర్థ నాయకత్వం అవసరం..
- ప్రలోభాలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలి..
- నకిలీ ఓటు నిరోధానికి బిఎల్ఓలే కీలకం..
- అవగాహన కోసం విస్తృత కార్యక్రమాలు..
- నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం..

కోసిగి, జనవరి 24, ప్రభాతవార్త

"ప్రపచంలోనే అతి పెద్ద ప్రాజాస్వామ్య దేశంగా భారతదేశం పేరు పొందింది.. విశిష్టమైన రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులతో పాటు ఓటు హక్కును కూడా నిర్దేశించింది.. ప్రజాస్వామ్య మూల స్తంభాలల్లో ఓటు హక్కు అనేది ప్రధానమైనది.. అయితే కాలక్రమంలో ఓటుహక్కు ఉన్న ప్పటికీ ఎంతో మంది ఎన్నికల సమయంలో నియోగించుకోకుండా నిరుపయోగం చేయడం విచారాన్ని కలిగించేదే.. ప్రతి ఒక్కరూ ఓటుహక్కు నియోగించుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేయించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాష జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చారు"..

ఓటు అంటే ఏమిటీ..దాని వల్ల కలిగే ప్రయోజనం ఏమిటీ.. అనే విషయాల పట్ల ఖచ్చితంగా అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం.. రాజకీయ పార్టీలు వారి వారి ఆధిపత్యం, అధికారం కోసం ప్రజలను నోటుతో మభ్యపెట్టే ప్రయత్నం చేయడం జరుగుతుంది.. ఇటువంటి చర్యలకు స్వస్థి పలకాలంటే ఖచ్చితంగా అవగాహన అవసరమున్నది.. ఇందులో ముఖ్యంగా పార్టీలు, అవి చేస్తున్న కార్యక్రమాలు, వారిచ్చే హామీలు అనే అంశాలపై గ్రామాల్లో ప్రజలకు తెలిసేలా చేయాలి.. ఎన్నికల సమయంలో పార్టీలు, నాయకులు ఇచ్చే హామీలను నమ్మడానికి, వారు చెప్పేది అర్థం చేసుకోవడానికి అక్షరాస్యత కూడా అవసరం.. తద్వారా మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు అవకాశం ఉంది.. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు చాలా ముఖ్యమైంది..ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు మంచి నాయకుడిని ఎన్నుకునే పాశుపతాస్త్రం.. అటువంటి ఓటరు నాడీని పసికట్టి డబ్బుతో ఓటు కొనుకునే పరిస్థితికి స్వస్థి పలికాలి..ఓటర్లు అందరూ చైతన్యవంతమైనప్పుడు ఇటువంటి పరిస్థితిలకు తావుండదు.. ఓటరు కార్డుకు ఆధార్ కార్డును అనుసంధానం ఇప్పుడిప్పుడే మొదలైంది..దీంతో నకిలీ



ఓటర్లలను గుర్తించేందుకు బిఎల్ఓలే ఇప్పుడు కీలకంగా మారునున్నారు. ఓటు విలువ, దాని ప్రాధాన్యత గుర్తించి ఇంకా సమాజంలో యువత, యువకులు తెలుసుకుని ప్రజలకు చైతన్య వంతం చేయాల్సిన పరిస్థితి ఉంది..ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమాన్ని జరుపుకుంటారు. అంతేకాక 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు ఓటు వేసేందుకు ఓటరు నమోదు చేసుకునేందుకు అన్ని రెవిన్యూ కార్యాలయాల్లో, ప్రతి సచివాలయ కేంద్రాలలో ఈ నమోదు సౌకర్యం ఏర్పాటు చేసారు...ఈ మేరకు జిల్లాల్లో 26 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు సమాచారం. ఓటు హక్కుకు సంబందించి ఇప్పుడు జిల్లాలో చేస్తున్న ప్రచారం కంటే విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉంది. ఇక పోతే ఈ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కలెక్టర్, ఎన్నికల విభాగం అధికారులు విద్యార్థులకు నియోజక వర్గ, జిల్లా స్థాయిలో ఉపన్యాస, వ్యాస రచన, చిత్ర లేఖన పోటీలు నిర్వహిస్తున్నారు. అంతేకాక 25వ తేదిన జరిగే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, ప్రశాంస పత్రాలను కూడా అందజేస్తారు. ముఖ్యంగా జాతీయ ఓటరు దినోత్సవం ఈ నెల 25వ తేదిన నిర్వహించేందుకు నియోజకవర్గ, మండల స్థాయిలో అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబందించి ఇప్పటికే విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా కేంద్రంలో కలెక్టర్ నేతృత్వంలో ర్యాలీ నిర్వహిస్తున్నారు..

లోకేష్ భజనతో.. దావోస్ పర్యటన ముగిసింది

- రాజకీయ ప్రసంగాలు, విమర్శలు తప్పితే ఈపర్యటనలో సాధించిందేమిలేదు : వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు, మేయర్

కర్నూలు విద్య, జనవరి 24, ప్రభాతవార్తః

ఏపీకి భారీగా పెట్టుబడులు తీసుకోస్తామని దావోస్ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన తుస్సుమందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, మేయర్ బి వై రామయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ఏస్వీమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఉత్తచేతులతో రాష్ట్రానికి తిరిగి వస్తున్నారని పబ్లిసిటి కోసం రాజకీయ ప్రసంగాలు, విమర్శలు తప్పితే ఈపర్యటనలో సాధించింది ఏమి లేదని చివరకు లోకేష్ భజనతో దావోస్ పర్యటన ముగిసిందన్నారు. ఏపీ ప్రభుత్వంతో ఒక ఎంవోయూ కూడా చేసుకోవడానికి పారిశ్రామిక వేత్తలు అసక్తి చూపలేదని విమరి ్శంచారు. జాతీయ మీడియాకు ఇంటర్వూల పేరిట రూ.3 కోట్లు ఖర్చుచేసి పబ్లిసిటికే చంద్రబాబు దావోస్ పర ్యటన పరిమితమయిందన్నారు. దావోస్ పర్యటనలో కూడ రెడ్‌బుక్ ప్రస్తావన తెచ్చి పారిశ్రామిక వేత్తలకు చెడు సందేశం తీసుకొచ్చి వారు పారిపోయేలా చేశారని విమర్శించారు. గత ప్రభుత్వంలో గ్రీన్ ఎనర్జీ పేరిట రూ.3.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టిన జిందాల్ కంపెనీ వాళ్ళని కూడ మహారాష్ట్రకు తరిమేశారన్నారు. సమావేశంలో కర్నూలు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, పత్తికొండ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

అరికెరలో ఫీల్డ్ అసిస్టెంట్.. దారుణ హత్య..!

- ఉలిక్కిపడిన అరికెర గ్రామం
- వైసీపీ సానుభూతిపరుడైనందునే హత్య
- కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు
- కూటమి ప్రభుత్వం హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుంది - ఎమ్మెల్యే విరూపాక్షి

ఆలూరు మండలం ఫ్యాక్షన్ గ్రామమైన అరికెర గ్రామంలో గ్రామీణ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, వైసీపీ సానుభూతిపరుడు కురువ బండారి ఈరన్న(45) శుక్రవారం దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్యతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మృతుడి భార్య నాగలక్ష్మి తెలిపిన వివరాల మేరకు ఉపాధి పనులకు అధికారులు వస్తున్నారని ఫోన్ రావడంతో తన భర్త బైక్ పై పని దగ్గరకు వెలుతున్నానని తెలిపారు. అయితే ఉదయం 10.30గంటలకు ఫోన్ చేసి మీ భర్తను ఎవరో చంపారన్న సమాచారం తెలియడంతో అక్కడికి వెళ్లి చూడగా నా భర్త విగతజీవిగా పడి ఉండడంతో దీంతో ఏమి చేయాలో తోచక తన పెదనాన్నకు ఫోన్ చేయగా ఆయన వచ్చి వేటకొడవళ్లతో నరికి చంపేశారని చెప్పారని ఆమె తెలిపింది. అయితే..

ఆలూరు రూరల్, జనవరి24, ప్రభాతవార్త: గ్రామంలో గత కొద్ది రోజులుగా తన భర్త ఈరన్నను ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం వదిలి తమకు అప్పగించాలని కొందరు ఒత్తిడి చేశారని పది రోజులు అవ్వగానే వదిలేస్తానని తెలుపగా అంత లోపే ఇంతటి దారుణానికి ఒడిగట్టారని మృతుడి భార్య, బంధువులు ఆరోపిస్తున్నారు. కాగా డబ్బాల గాదెలింగ, గోవర్ధన్, రామదాస్, గోపి, మరి కొంత మంది ప్రోత్సాహంతో తన భర్త ఈరన్నను చంపినట్లు భార్య నాగలక్ష్మి ఆరోపిస్తున్నారు. హత్య జరిగిన విషయం తెలుసుకున్న పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య, ఆలూరు సీఐ వెంకటచలపతి, ఎస్ఐ దిలీప్ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి డాగ్‌స్క్వాడ్‌తో దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు మృతుడి భార్య నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వెంకట చలపతి తెలిపారు. కాగా మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం హత్య రాజకీయాలకు సహకరించడం దారుణం : ఎమ్మెల్యే విరూపాక్షి కూటమి ప్రభుత్వం హత్య రాజకీయాలకు సహకరించడం దారుణమని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి పేర్కొన్నారు. అరికెర గ్రామంలో హత్య జరిగిన సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే విరూపాక్షి ఈరన్న భౌతికకాయాన్ని చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు,సానుభూతిపరులను లక్ష్యంగా చేసుకుని దాడులు, హత్యలకు పాల్పడు తుందని ఆయన ఆరోపించారు.అయితే హోంమంత్రి అనిత కక్షసాధింపు చర్యలకు ఈప్రభుత్వం పాల్పడదని మీడియా ముందు చెప్పడమే తప్ప ఇది ఆచరణలో మాత్రం కనిపించడంలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ప్రతిపక్ష పార్టీ నాయకుడి పై విమర్శలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత వైసీపీ పాలనలో దాడులు, దౌర్జన్యాలు, హత్యలు చాలా జరిగాయని డిప్యూటీ సీఎం ఆరోపించారని అయితే కూటమి ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తల పై జరుగుతున్న దాడులు, హత్యలు కనపడడం లేదా అని ఎమ్మెల్యే విరూపాక్షి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి హత్య రాజకీయాలను మానుకోవాలన్నారు. నాయకులు అభివృద్ధికి పట్టం కట్టాలికాని హత్యలను ప్రోత్సహించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలూరు నియోజకవర్గానికి ఇన్‌చార్జ్‌ను కేటాయించి అభివృద్ధి బాట పట్టేలా చూడాలని హత్యకు గురైన ఈరన్న కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఉద్యోగం కల్పించి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

బంగారం వ్యాపారులు జాగ్రత్త

: సీఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి

: సీసీ కెమెరాలు, సెక్యూరిటీ అలర్ట్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేసుకోండి

నందికొట్కూరుటౌన్, జనవరి 24, ప్రభాతవార్త :

ఎంతో విలువైన బంగారం వ్యాపారం చేసే వర్తకులు జాగ్రత్తగా ఉండాలని, దొంగలు తెలివి మీరుతున్న నేపథ్యంలో ప్రతి బంగారు దుకాణంలో సీసీ కెమెరాలతో పాటు సెక్యూరిటీ అలర్ట్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని నందికొట్కూరు సర్కిల్ పోలీసుస్టేషన్ పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి వ్యాపారులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న సప్తగిరి షరాఫ్ బజార్‌లోని దుకాణాలను సీఐ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రతి రోజు తమ విధులు తాము నిర్వహిస్తుంటామని, వ్యాపారులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే చోరీలను అరికట్టవచ్చన్నారు. దొంగలు కూడా టెక్నాలజీని వినియోగించుకుంటున్నారని, షరాప్ బజార్‌లోకి వచ్చే ప్రతి వ్యక్తిని గుర్తు పట్టేలా వ్యాపారులు సీసీ కెమెరాలను దుకాణం లోపల, వెలుపల వైపు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీనికితోడు సెక్యూరిటీ అలర్ట్ సిస్టమ్స్‌ను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒకవేళ రాత్రి వేళల్లో దుండగులు షట్టర్‌లను పగులగొట్టి దుకాణంలోకి వెళ్లంగానే సెక్యూరిటీ అలర్ట్ సిస్టం ఉంటే వెంటనే సైరన్ మోగుతుందన్నారు. దీంతో సెక్యూరిటీ గార్డులు అలర్ట్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా షప్తగిరి షరాప్ బజార్ కాంప్లెక్స్‌లోకి రాత్రి వేళల్లో ఎవరూ రాకుండా ఇనుప గ్రిల్‌ను కూడా ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందన్నారు. ' చేతులు కాలాక అకులు పట్టుకున్న' చందంగా కాకుండా ఏదైనా సంఘటనలు జరిగాక ఇబ్బందులు ఎదుర్కోవడం కంటే ముందస్తుగానే వ్యాపారులు అలర్ట్‌గా ఉండి భద్రతా చర్యలు తీసుకోవడం ఉత్తమమైన పని అన్నారు. సెక్యూరిటీ గార్డులపైనే అధారపడకుండా రాత్రి వేళల్లో వ్యాపారులు సీసీ కెమెరాల ద్వారా సెల్‌ఫోన్‌లో తమ దుకాణాలను పరిశీలించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి షరాఫ్ బజార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూడవెల్లి శ్రీరాములు, వ్యాపారులు వెంకటేశ్వర్లు, రాగిరి శేఖర్, సుధాకర్ అచారి, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, నారాయణగౌడ్, సురేష్, సురేంద్ర, శశికాంత్, రవిచంద్ర, మహేష్, కిశోర్ గౌడ్, చరణ్, కేశవ, రఘురామిరెడ్డి, చంద్రశేఖర్, రాఘవేంద్ర, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.